TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 261 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శుక్రవారం.17.04.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## దేశ పార్లమెంటరీ చరిత్రలో ఈరోజును మరిచిపోలేం-

## దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు : ప్రధాని మోదీ

### మహిళలకు అవకాశం ఇస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారన్న ప్రధాని మోదీ- మహిళల బిల్లు విషయంలో అందరూ కలిసి రావాలని పిలుపు

న్యూఢిల్లీ, అమృత్ తెలంగాణ: మహిళా రిజర్వేషన్ల అమలు కోసం తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై చర్చలో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ లక్ష్య సాధనలో మహిళల పాత్ర చాలా కీలకమని వివరించారు. మహిళలకు అవకాశం ఇస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారని పేర్కొన్నారు. గతంలో మహిళా రిజర్వేషన్ల బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు ఇచ్చిన విషయం గుర్తుచేసిన ప్రధాని రిజర్వేషన్లను త్వరగా అమలుచేసేందుకు చేస్తున్న ప్రయత్నానికి ఇప్పుడు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మహిళా బిల్లును వ్యతిరేకించే వారిని మహిళలు క్షమించరన్న ప్రధాని మోదీ, సమయం చూసి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. దేశ పార్లమెంటరీ చరిత్రలో ఈరోజును మరిచిపోలేమన్న మోదీ, ఈ చారిత్రక సమయంలో పాలుపంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు. దేశ రాజకీయాల్లో మహిళల పాత్ర కీలకమని, వారిని కలుపుకుని ముందుకెళ్తున్నామని చెప్పారు. మహిళలకు అవకాశం ఇస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారని కొనియాడారు.

"ఎవరైతే రాజకీయ కోణంలోనే ఆలోచిస్తారో, నేను వారికి ఒక సలహా ఇవ్వాలనుకుంటున్నా. ఒక మిత్రుడిగా సలహా ఇస్తున్నాను. ఇది అందరికీ ఉపయోగపడుతుంది. మహిళా బిల్లును వ్యతిరేకించే వారిని మహిళలు క్షమించరు. మన దేశంలో ఎప్పటి నుంచి అయితే మహిళా రిజర్వేషన్ల చర్చ జరిగిందో, ఆ తర్వాత ఎప్పుడెప్పుడు ఎన్నికలు వచ్చాయో, ప్రతి ఎన్నికల్లోనూ మహిళలకు లభించే ఈ హక్కును ఎవరెవరైతే వ్యతిరేకించారో, దేశంలోని మహిళలు వారిని క్షమించలేదు. వారి పరిస్థితి అధ్వాన్నం కంటే అధ్వాన్నంగా మార్చారు. 2024 ఎన్నికల్లో మాత్రం అలా జరగలేదు. ఎందుకు జరగలేదు? ఎందుకంటే 2024లో అందరూ ఏకాభిప్రాయంతో దీనిని ఆమోదించారు. కాబట్టి ఇది ఒక అంశంగానే మిగలలేదు. ఎవరి పక్షాన రాజకీయ లబ్ధి కలగలేదు. ఎవరికీ నష్టం కూడా కలగలేదు. సహజ సిద్ధంగా ఏయే అంశాలు ఉన్నాయో ఆ అంశాల ఆధారంగానే ఎన్నికలు జరిగాయి. ఎందుకంటే 2024లో అందరూ కలిసి ఉన్నారు. చరిత్ర సాక్షిగా ఈ రోజు కూడా నేను ఒకటి చెబుతున్నాను. ఒకవేళ మనం అందరం కలిసి ఈ నిర్ణయం తీసుకుంటే అది ఏ ఒక్క పార్టీ విజయం కాకుండా దేశ ప్రజాస్వామ్యానికే గొప్ప విజయంగా మారుతుంది."

--నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు : మోదీ

మహిళా బిల్లుపై కొందరు ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన రాజకీయాలు చేస్తున్నారని ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదని తేల్చిచెప్పారు. చిన్న రాష్ట్రం, పెద్ద రాష్ట్రం అనే భేదాలు మాకు లేవని స్పష్టం చేశారు.



"దేశం విషయంలో మనమంతా ఒక్కటవ్వాలి. దేశానికి మేలు చేసే ప్రతి విషయంలో సభ్యులంతా కలవాలి. ఈ బిల్లు తీసుకురాగానే కొందరు విభజన రాజకీయాలు చేస్తున్నారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన తీసుకువస్తున్నారు. విభజన రాజకీయాలు చేసే వారిని ప్రజలు ఇప్పటికే దూరం పెట్టారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు. చిన్న రాష్ట్రం, పెద్ద రాష్ట్రం అనే భేదాలు మాకు లేవు. ఏ ప్రాంతానికీ అన్యాయం జరగదని హామీ ఇస్తున్నాం. ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని వాగ్దానం చేస్తున్నాం. అనేక పార్టీలు మహిళల హక్కులను ఇన్నాళ్లూ అడ్డుకున్నాయి. దాన్ని గుర్తించే మేం ఇప్పుడు మహిళలకు వారి హక్కులు కల్పిస్తున్నాం. అనేక కారణాలు చూపించి గతంలో మహిళా బిల్లును అడ్డుకున్నారు. సాంకేతిక కారణాలు చూపించి 30 ఏళ్లపాటు మహిళా బిల్లును అడ్డుకున్నారు. మహిళా బిల్లుకు పార్టీలన్నీ ఏకగ్రీవంగా మద్దతివ్వాలి. మహిళలు తమ హక్కులపై 30 ఏళ్లుగా గొంతు విప్పుతున్నారు. క్షేత్రస్థాయిలో మహిళలు 30 ఏళ్లుగా పోరాడుతున్నారు. రాజకీయాల్లో శక్తిసామర్థ్యాలు చూపించేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారు. ఎవరికైనా అవకాశం ఇస్తేనే కదా వారి సామర్థ్యం తెలుస్తుంది. మహిళా బిల్లుకు మద్దతిచ్చే పార్టీలకే మనుగడ ఉంటుంది. దేశ రాజకీయాల్లో, వివిధ రంగాల్లో మహిళలను కలుపుకుని వెళ్లాల్సిందే. దేశ ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నాం. మహిళల పురోగతిని కొన్ని పార్టీలు ఎందుకు అడ్డుకుంటున్నాయి? మహిళల శక్తిసామర్థ్యాలు తెలుసు కనుకే వారిని ప్రోత్సహిస్తున్నాం. మహిళా బిల్లు క్రెడిట్ మేం మాత్రమే తీసుకోం. మహిళా బిల్లు క్రెడిట్ అందరికీ దక్కుతుంది. మహిళా బిల్లుపై అన్ని పార్టీల నేతల ఫొటోలూ వేసుకోండి."

--నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

మహిళల స్వావలంబన కూడా ఉంటేనే అది సంపూర్ణ వికసిత్ భారత్ : మోదీ

"మహిళా రిజర్వేషన్ బిల్లు దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు. 30 ఏళ్లపాటు ప్రయత్నాలు జరిగినా గతంలో ఇది సాకారం కాలేదు. చారిత్రక సందర్భంగా భాగం కావటం అదృష్టంగా భావిస్తున్నా. ఈ బిల్లు దేశ దశ, దిశను మార్చనుంది. వికసిత్ భారత్ అంటే రోడ్లు, రైళ్లు, మౌలిక సదుపాయాలు మాత్రమే కాదు. మహిళల స్వావలంబన కూడా ఉంటేనే అది సంపూర్ణ వికసిత్ భారత్. మహిళా రిజర్వేషన్ బిల్లును దేశప్రజలంతా స్వాగతిస్తున్నారు. ఈ బిల్లును తేవటంలో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదు. ఇది రాజకీయ పార్టీల కోసం తెచ్చింది కాదు దేశ ప్రజల కోసం తెచ్చిన బిల్లు. 30 ఏళ్ల క్రితమే మహిళా బిల్లు తెచ్చామంటున్నారు మరి ఎవరికైనా మేలు జరిగిందా? గ్రామీణస్థాయిలో రిజర్వేషన్ల వల్ల మహిళలకు రాజకీయ అవగాహన వచ్చింది. గ్రామీణ స్థాయిలో మహిళలు ఇప్పటికే నాయకులుగా రాణిస్తున్నారు. ఒక్కసారి 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చి చూస్తే మహిళా శక్తి ఏంటో చూస్తారు." అని ప్రధాని మోదీ అన్నారు.

## మహిళా రిజర్వేషన్లకు డీలిమిటేషన్ బిల్లును లింక్ చేయటం పెద్ద కుట్ర: కవిత



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: తెలంగాణ ప్రాతినిధ్యాన్ని దెబ్బతీసేలా కేంద్రం అడుగులు వేస్తే చూస్తూ ఊరుకోబోమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో కేంద్రం ప్రతిపాదించిన మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై ఆమె తీవ్రంగా స్పందించారు. దేశవ్యాప్తంగా నియోజకవర్గాల సంఖ్య పెంచే ప్రక్రియలో భాగంగా తెలంగాణ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తే ప్రజలు రోడ్లపైకి వస్తారని, ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం పార్లమెంట్‌లో తెలంగాణకు ఉన్న 3.13 శాతం ప్రాతినిధ్యాన్ని బేస్‌లైన్‌గా పరిగణించాలని, పునర్విభజన తర్వాత కూడా ఈ శాతం తగ్గకుండా చూడాలని కవిత డిమాండ్ చేశారు. నియోజకవర్గాల సంఖ్య పెరిగినప్పటికీ, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ ప్రాతినిధ్యం తగ్గితే అది ప్రాంతీయ అసమానతలకు దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా నియంత్రణతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్న దక్షిణాది రాష్ట్రాలను డీలిమిటేషన్ పేరుతో శిక్షించడం ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలును డీలిమిటేషన్‌తో ముడిపెట్టడంపై కవిత అసహనం వ్యక్తం చేశారు. మహిళా బిల్లును ఓబీసీ రిజర్వేషన్లతో ముడిపెట్టాలని, 33 శాతం కోటాలో ఓబీసీ మహిళలకు ప్రత్యేక వాటా కల్పిస్తేనే నిజమైన సామాజిక న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కేంద్రం వ్యవహరిస్తే వీధుల నుంచి పార్లమెంట్ వరకు పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు.

## ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయండి



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లకు సంబంధిం చి అవసరమైన టార్పాలిన్లు, తేమ కొలమాని, ధాన్యం ఆరబెట్టే యంత్రాలను సిద్ధం చేయాలని మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. మార్కెట్ యార్డుల్లో జీరో దందా జరుగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మార్కెట్ యార్డుల్లో రెండేండ్ల కాలంలో చేపట్టిన పనుల పురోగతిపై బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో మార్కెట్ రుసుము వసూళ్లను పారదర్శకంగా, సమర్థవంతంగావసూలు చేయడానికి చర్యలు తీసుకున్నామని మంత్రికి మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయి వివరించారు. రెండేండ్లలో మార్కెట్ యార్డుల్లో రూ 568.50 కోట్లతో 630 అభివృద్ధి పనులు ప్రభుత్వం మంజూరు చేసిందనీ, వాటిలో రూ.128 కోట్లు విలువైన 113 పనులు పూర్తిచేశామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. మార్కెట్లలో ఇంకా కొన్ని చోట్ల జీరో బిజినెస్ జరుగుతున్నట్టు ప్రభుత్వం దృష్టికి వచ్చిందనీ, జీరో బిజినెస్ చేసే ట్రేడర్ల లైసెన్సు రద్దు చేయడంతో పాటు వారికి సహకరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల పురోగతిని రోజువారీగా సమీక్షించేందుకు డాష్‌బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. మార్కెట్ యార్డుల్లో రైతులకు సౌకర్యం కల్పించే పనులను ప్రాధాన్యత పాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. పంట ఉత్పత్తులు రక్షించే విధంగా చేపట్టే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మార్కెటింగ్ శాఖ ఇంజినీరింగ్ విభాగంలో అవసరమైతే మరికొంత మందిని వేరే శాఖల నుంచి డిప్యూటేషన్ పై తీసుకొనే అవకాశాన్ని పరిశీలించాలన్నారు. గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీలో 'స్మార్ట్ మార్కెట్ యార్డ్' సాఫ్ట్ వేర్ ద్వారా మార్కెట్ కార్యదర్శులు పర్యవేక్షిస్తున్నట్టు అధికారులు మంత్రికి తెలిపారు. కోహెడ పండ్ల మార్కెట్ ను సంబంధించి ఎంపిక చేసిన ప్రదేశంలో సర్వే పూర్తయిందని, పనులను చేపట్టడానికి టెండర్ల ప్రక్రియ త్వరలో చేపట్టనున్నట్లు వివరించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ..ఆశాజన ఫలితాలుంటే అన్ని మార్కెట్ యార్డు కమిటీలను డిజిటలైజేషన్ చేసి జీరో బిజినెస్‌ను అరికట్టాలని ఆదేశించారు. కోహెడ మార్కెట్ అభివృద్ధి పనులపై నిర్ధిష్ట కాలపరిమితి పెట్టుకుని ముందుకెళ్లాలని ఆదేశించారు. హాకా ద్వారా ఐదేండ్ల సమగ్ర నిర్వహణలో వ్యవసాయ మార్కెట్ కమిటీల అంతటా విద్యుత్ బిల్లుల తగ్గించడానికి గ్రిడ్ ను అనుసందిస్తూ సోలార్ రూప టాప్ ప్యానెల్ ల ద్వారా విద్యుత్పత్తి అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ప్రయోగాత్మకంగా నాలుగు మార్కెట్ యార్డుల్లో చేపట్టిన పనుల పురోగతి పై ఆరాతీశారు. రైతుల నుంచి సేకరించే మొక్కజొన్నకు సంబంధించిన మొత్తాన్ని రైతుల ఖాతాలకు విడుదల చేసేందుకు సీఎం అనుమతితో నిధులు సమకూరుస్తామని హామీనిచ్చారు. సమీక్షలో వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయి, మార్క్‌ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం



నల్లగొండ.అమృత్ తెలంగాణ: జనాభా ప్రకారం డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని తన నివాసంలో బుధవారం ఆయన విలేకరులతో చిట్ చాట్ నిర్వహించారు. ఉన్న సీట్లకు 50 శాతం పెంచేలా కేంద్రం కొత్త విధానం ప్రతిపాదించిందన్నారు. 50 శాతం జనాభా, 50 శాతం జీఎస్టీ పరంగా చేయాలని పలు రాష్ట్రాలు ప్రతిపాదిస్తున్నాయని, మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లు వేరువేరుగా పెట్టాలని కోరుతున్నాయని తెలిపారు. జమిలీ ఎన్నికలు జరిగితే 18 రాష్ట్రాలు ఒకసారి, మిగిలిన రాష్ట్రాలు ఒకసారి ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. తెలంగాణలో వివిధ రాష్ట్రాల నుంచి 20 లక్షల మంది కూలీలు వచ్చి ఉపాధి పొందుతున్నారన్నారు. ఎన్నికల్లో డబ్బు ప్రవాహాన్ని కట్టడి చేస్తే తప్ప భవిష్యత్ రాజకీయాల్లో సామాన్యుడు పోటీ చేసే పరిస్థితి లేదన్నారు. అధికార పార్టీలో అసంతృప్తి సాధారణం అని చెప్పారు. బీఆర్ఎస్‌ను మళ్లీ టీఆర్ఎస్‌గా మారుస్తారని ప్రచారం నడుస్తోందని, టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా ఎందుకు మార్చారో ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. ధాన్యం కొనుగోళ్ల సమస్య క్లియర్ అయిందని, సన్న ధాన్యం సేకరణలో ఎక్కడా సమస్య లేదని చెప్పారు. సీఎంఆర్ ధాన్యం సేకరణలో పూర్తి స్థాయి నియంత్రణ ఉండాలన్నారు. మిల్లులను బంద్ చేయించే పరిస్థితి లేదని, అలా జరిగితే ధాన్యం కొనుగోలు చేసేవారు ఉండరని తెలిపారు. కేంద్రం 20 శాతం బాయిల్డ్ రైస్, 80 శాతం రా రైస్ ఇవ్వాలని అడుగుతోందని, కానీ మిల్లర్లు బాయిల్డ్ రైస్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. ఏఎమ్మార్పీ నుంచి 4000 క్యూసెక్కుల నీరు పారాలి కానీ, ప్రస్తుతం 2400 క్యూసెక్కులకు మించి నీరు ప్రవహించే పరిస్థితి లేదన్నారు. సాగునీటి కాలువలను విస్తరించడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు. లైనింగ్‌కు ముందే కాలువల విస్తరణ చేపట్టాలన్నారు.

## అమరవీరుల త్యాగాలను బీజేపీ అవమానించింది: కేటీఆర్



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై భారతీయ జనతా పార్టీ నాయకులు మరోసారి తమ ద్వేషాన్ని వెళ్లగక్కారని, ఆ పార్టీ నేతలకు తెలంగాణ అస్తిత్వంపై గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటాన్ని భారత్–పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత మూర్ఖత్వమని, ఇలాంటి అహంకారపూరిత, తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బీజేపీ నాయకులు పదేపదే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అమరవీరుల త్యాగాలను అవమానించడం అలవాటుగా మార్చుకున్నారని ఆయన మండిపడ్డారు. స్వయంగా ప్రధానమంత్రి మోడీ నుంచి మొదలుకొని ఈరోజు పార్లమెంట్ సభ్యుడు తేజస్వి సూర్య వరకు ప్రతి ఒక్కరు తెలంగాణ వ్యతిరేకతను పదేపదే చాటుకుంటున్నారన్నారు. తెలంగాణ ఏర్పాటు పైన విషం కక్కుతూ...బిజెపి చేస్తున్న వ్యాఖ్యలను తెలంగాణ సమాజం గుర్తు పెట్టుకుంటుందన్నారు. తెలంగాణను కించపరిచిన తేజస్వి సూర్య తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు బిజెపి పార్టీ కూడా తెలంగాణ ప్రజలకి క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. లేకుంటే తేజస్వి సూర్య వ్యాఖ్యలే బిజెపి అధికారిక విధానంగా భావించాల్సి వస్తుందన్నారు.

## వడదెబ్బ బాధితులకు సత్వరమే చికిత్స

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ బాధితులకు సత్వరమే చికిత్స అందించేందుకు ప్రతి ప్రభుత్వ ఆస్పత్రిలోనూ ఎమర్జెన్సీ కేర్‌లో ప్రత్యేక బృందాన్ని అందుబాటులో ఉంచాలని ఉన్నతాధికారులకు వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. తాగు నీటి సౌకర్యం, అవసరమైన చోట ఫ్యాన్లు, కూలర్ల ఏర్పాటు, అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టు కార్యాలయంలో మంత్రి సమీక్ష చేశారు. అందులో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, టీజీఎంఎస్ఐడీసీ ఎమ్‌డీ డాక్టర్ గౌరవ్ ఉప్పల్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, డాక్టర్ నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎండా కాలం నేపథ్యంలో వడ దెబ్బ బాధితులకు చికిత్స అందించేందుకు తీసుకుంటున్న చర్యలను, ఆస్పత్రుల్లో ఔట్ పేషెంట్, ఇన్‌పేషెంట్ల కోసం చేసిన ఏర్పాట్లను అధికారులు మంత్రికి వివరించారు. అవసరమైన మెడిసిన్, ఓఆర్ఎస్ వంటివి అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వాస్పత్రుల్లో రోగులకు, వారి సంరక్షకులకు, సిబ్బందికి తాగునీటిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో అవసరమైన చోట చలివేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అవసరమైన చోట ఫ్యాన్లు, కూలర్లు ఏర్పాటు చేయాలనీ, పాడైన వాటిని రిపేర్లు చేయించాలని ఆదేశించారు. ఐసీయూ, అవసరమైన ఇతర వార్డుల్లో ఏసీలు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఆదిలాబాదు నియోజకవర్గ శాసన సభ్యులు పాయల శంకర్

## మున్సిపల్ విలీన వార్డుల అభివృద్ధికి 30 కోట్లు: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి: మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ప్రభుత్వం ఏదైనా అంతిమంగా ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆదిలాబాదు నియోజకవర్గ శాసన సభ్యులు పాయల శంకర్ అన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం స్థానిక ఎస్టీయూ భవన్లో నిర్వహించిన మున్సిపల్ స్థాయి సమావేశానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, వైస్ చైర్మన్ మహమ్మద్ రోహిత్ లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ముందుగా మున్సిపల్, వైద్య, పోలీస్ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని సమావేశంలో అధికారులు వివరించారు. కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రుణాల చెక్కులను అతిథులు పంపిణీ చేశారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు చేశారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న వ్యాపారాలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యులు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రభుత్వం ఏదైనా అంతిమంగా ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలియజేయడానికి 99 రోజుల ప్రణాళిక చేపట్టడం జరిగిందని, అధికారులు ప్రజలవద్దకు వచ్చి సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటారన్నారు. దరఖాస్తుదారుల సమస్యలపై తీసుకున్న చర్యలపై లేఖల ద్వారా తెలియజేసేలా కొత్త నాందికి శ్రీకారం చుట్టాలని ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులకు సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ వీలైన వార్డుల అభివృద్ధికి 30 కోట్లు కేటాయించడం జరిగిందని, పట్టణానికి శాశ్వత నీటి సమస్య పరిష్కారంతో పాటు సమగ్ర అభివృద్ధి కోసం పటిష్టమైన ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. గతంలో నీటి పంపింగ్‌లో ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ముఖ్యమంత్రి ప్రోగ్రామ్‌లో భాగంగా లండ సాగ్రి ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి నిధులు మంజూరు చేసినట్లు వివరించారు. వచ్చే ఏడాది అక్టోబర్ నుండి జనవరి లోపు ఈ ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నామని, ఇది పూర్తయితే వేసవిలో కూడా పట్టణానికి పుష్కలంగా నీరు అందుతుందని ధీమా వ్యక్తం చేశారు. పట్టణ అభివృద్ధి కోసం మున్సిపల్ కౌన్సిల్, అధికారులు మరిన్ని కొత్త ప్రాజెక్టులను గుర్తించి డిటైల్డ్ రిపోర్ట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే, మున్సిపాలిటీ యొక్క అంతర్గత వనరులను పెంచుకోవడం ద్వారా అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయవచ్చని తెలిపారు. జూన్ 2వ తేదీ నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'ఇందిరమ్మ భరోసా బీమా' పథకాన్ని ప్రారంభించబోతుందని, దీని ద్వారా కుటుంబంలో సంపాదించే వ్యక్తి చనిపోతే 5 లక్షల రూపాయల బీమా అందుతుందని వివరించారు. అదేవిధంగా, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల కోసం ఇంటర్మీడియట్ వరకు అల్పాహార పథకాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, అర్హులైన వారికి పథకాలతోపాటు ఆయా శాఖల వారీగా చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించేలా 99 రోజుల యాక్షన్ ప్లాన్ తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రతి శాఖకు వారం రోజుల సమయం కేటాయించి వారి నివేదికలను తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం పాలిటెక్నిక్ ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్ ను ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్ పర్సన్, అదనపు కలెక్టర్ లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, ఎల్డీఎం ఉత్పల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజు, డీఎంహెచ్ఓ రాథోడ్ నరేందర్, డీవైఎస్ఓ శ్రీనివాస్, సంక్షేమ అధికారి మిల్కా, ట్రాఫిక్ ఎస్సై దేవేందర్, తహసిల్దార్ శ్రీనివాస్, కౌన్సిలర్లు అన్నపూర్ణ, స్వాతి, ధోని జ్యోతి, చరణ్ గౌడ్, మున్న జైస్వాల్, గంట జీవన్, విజయ్, ఆత్రం వేంకటేష్, నాగ్ సేన్, మహెబూబ్, సంజయ్, అంగన్వాడీలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అప్రమత్తంగా ఉండాలి: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ రహదారి ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'రోడ్డు భద్రత అవగాహన' సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో వాహనాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రమాదాలు నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి, సూచిక బోర్డులు, హెచ్చరిక లైట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రహదారుల పక్కన ఉన్న ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలన్నారు. కేవలం చట్టాలు సరిపోవని, ప్రజల్లో ముఖ్యంగా యువతలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపు అత్యంత అవసరమని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలు నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ వినియోగం మానుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలను వివరించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు (రెవెన్యూ) కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, రెవెన్యూ, రవాణా, పోలీసు, మున్సిపల్ శాఖల అధికారులు, రోడ్లు-భవనాల శాఖ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# 20 న జరిగే కేసీఆర్ సభను విజయవంతం చేయండి

## బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు : కోరుట్ల ఎమ్మెల్యే డా సంజయ్





జగిత్యాల అమృత్ తెలంగాణ ఏప్రిల్ 16: బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కేసీఆర్ బాహిరంగ సభ సన్నాహక సమావేశంలో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, ఎమ్మెల్సీ రమణ , దావ వసంత , లోక బాపు రెడ్డి తదితరులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈనెల 20వ తేదీన జగిత్యాలలో జరగబోయే కేసీఆర్ బహిరంగ సభను చారిత్రాత్మక విజయంగా నిలపాలని పిలుపునిచ్చారు.. ఈ వేదికలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు..జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యేలా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు..సభ విజయవంతానికి గ్రామ స్థాయి నుంచి ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని, ప్రజల్లో ఉత్సాహాన్ని నింపుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు పేర్కొన్నారు

# ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక సమీక్ష సమావేశం

సిర్పూర్ (టి)అమృత్ తెలంగాణ: ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల ప్రణాళికపై మండల కేంద్రంలోని రైతు వేదికలో సమీక్ష సమావేశం నిర్వహించారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వివిధ శాఖల పనితీరు, అమలు వివరాలను అధికారులు సమీక్షించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి గిరీష్ మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ ద్వారా లబ్దిదారులకు అందించిన పథకాల పురోగతిని వివరించారు. హౌసింగ్ ఏఈ అనిల్ ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడతలో మంజూరైన ఇళ్ల నిర్మాణ పనుల స్థితిగతులను వెల్లడించారు. ఐకెపి ఏపీఎం మహేష్ మహిళా సంఘాలకు ప్రభుత్వం నుంచి రుణాలు అందించడంతో పాటు బస్సు కొనుగోలు కోసం నిధులు జమ చేసిన విషయాన్ని తెలిపారు. మిషన్ భగీరథ ఏఈ గ్రామాల్లో త్రాగునీటి సరఫరా మెరుగుపరిచేందుకు చేపడుతున్న పనులను వివరించగా, తహసీల్దార్ రహీముద్దీన్ రెవెన్యూ శాఖ ద్వారా అమలు చేస్తున్న ప్యాడి సెంటర్, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి వంటి పథకాల గురించి తెలిపారు. మండల అభివృద్ధి అధికారి సత్యనారాయణ వివిధ సంక్షేమ పథకాల అమలును సమీక్షించారు.

# జగిత్యాల జిల్లాలో 44 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు



జగిత్యాల అమృత్ తెలంగాణ ఏప్రిల్ 16:తెలంగాణ జగిత్యాల జిల్లాలో ఎండలు దంచికొడుతున్నాయి. గురువారం జగిత్యాల జిల్లాలో 44.4 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నల్గొండ, నిజామాబాద్ జిల్లాల్లో 44.3, కామారెడ్డి, కరీంనగర్, సిద్దిపేట జిల్లాల్లో 44.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ సీజన్లో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు దాటడం ఇదే తొలిసారి. మరో 2-3 రోజులు తీవ్రమైన వడగాలులు వీస్తాయని వాతావరణ నిపుణులు హెచ్చరించారు ట్యాగ్స్ :

# 99 రోజుల ప్రగతి నివేదికపై మల్యాలలో ఎంపీడీవో సమావేశం



జగిత్యాల అమృత్ తెలంగాణ ఏప్రిల్ 16: జిల్లా మల్యాల మండల కేంద్రంలో గురువారం 99 రోజుల యాక్షన్ ప్లాన్ సమావేశం జరిగింది. ఎంపీడీవో స్వాతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, డీఆర్డీవో రఘువరన్ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, రైతు భరోసా, రుణమాఫీ, మహాలక్ష్మి గ్యాస్, కల్యాణ లక్ష్మి, ఆరోగ్యశ్రీ వంటి 11 సంక్షేమ పథకాలతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఎంపీడీవో సీఎం పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సమావేశానికి మండల అధికారులు, సర్పంచ్, ఉప సర్పంచ్ లు, కార్యదర్శులు, ఇతర శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు హాజరయ్యారు.

# ముథోల్ నియోజకవర్గం లో మొక్కజొన్న కేంద్రాలను ఏర్పాటు చేయాలి..

## మార్క్ఫెడ్ ఎండి ని కలిసి రైతుల సమస్యలపై వినతి పత్రం అందజేసిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే జీ.విఠల్ రెడ్డి




మార్క్ పెడ్ ఎండికి మొక్కజొన్న కొనుగోలు కేంద్ర ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా ముధోల్ ఏప్రిల్ 16 అమృత్ తెలంగాణ ముధోల్ నియోజకవర్గం లో సుమారు 60 వేల ఎకరాలలో మక్కా పంటను సాగు చేశారు ప్రైవేట్ ధరకు ప్రభుత్వ ధరకు చాలా వ్యత్యాసం ఉంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే రైతులు చాలా నష్టపోతారు ప్రస్తుతం ఏర్పాటు చేసినవి కాకుండా ప్రతి మండల కేంద్రం లో ఈరోజు నుండి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మండల కేంద్రాలతో పాటు కొన్ని సబ్ సెంటర్లు కూడా ఏర్పాటు చేయాలని కోరారు. ఈరోజు మరియు రేపు మండల కేంద్రాలలో ఏర్పాటు చేస్తాము సోమవారం నుండి ఇతర సబ్ సెంటర్ లు ఏర్పాటు చేస్తాము అని మార్క్ఫెడ్ ఎండి తెలిపారు .

# పట్టణ అభివృద్ధికి ప్రతిపక్షం సహకరించాలి : మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి





నిర్మల్ జిల్లా ఏప్రిల్ 16 అమృత్ తెలంగాణ నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులు 15 కోట్లతో పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధిపనుల ప్రతిపాదనను కౌన్సిల్ సభ్యులు తీర్మానించారు. నిర్మల్ మున్సిపల్ పాలక వర్గం ఒక వార్డును అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ముందుకు వెల్లడం లేదని, పట్టణాన్ని అభివృద్ధి దిశలో నడిపేందుకు పనిచేస్తుందని అన్నారు. ఉన్న నిధులను వార్డుల అవసరాల ప్రకారం పనులు కేటాయించడం జరుగుతుందని, ప్రతిపక్ష సభ్యులు అవగాహన రహిత పనులు చేయద్దన్నారు .

అన్ని పార్టీలకు చెందిన కౌన్సిలర్లను కల్పుకొని మున్సిపల్ పాలనను కొనసాగిస్తామని, అభివృద్ధికి అడ్డుపడకుండా తమతో కలిసి రావాలని తెలిపారు.

# బోథ్ మండల BLA ఫారం - 2 లను స్థానిక తహసీల్దార్ గకి సమర్పించిన కాంగ్రెస్ నాయకులు

అమృత్ తెలంగాణ బోథ్ రాబోవు ఎన్నికల నియమాలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల సంఘం నిర్వహించే SIR (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) లో అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కు విషయం లో ప్రతి కాంగ్రెస్ దీూా లు గళం ఎత్తలిసి ఉంటుందని, ఓటు హక్కు ఈ దేశ పౌరుడి ప్రజాస్వామ్య హక్కు అని..అందులో భాగంగానే డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ ఆదేశాను సారముబోథ్ మండలం లోని 35 BLA ఫారం – 2 ల లిస్ట్ ను బోథ్ మండల తహసీ ల్దార్ సుభాష్ చంద్ర కి సమర్పి ంచడము జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, sc, st అట్రాసిటీ జిల్లా అధ్యక్షులు అంజయ్య , వార్డు సభ్యులు షేక్ షాకీర్,మాజీ ఎంపీటీసీ షేక్ రజియా బేగం, కౌసర్, లు పాలుగోన్నారు.



# అరేవ్ అలైవ్ ప్రోగ్రాంలో ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు







ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 16 Arrive Alive ప్రోగ్రాం లో భాగంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈరోజు అనగా తేదీ:16.04.2026 రోజున ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఇబ్రహీంపట్నం పోలీస్ వారి ఆధ్వర్యంలో ఆటో లను చెక్ చేసి ఆటో డ్రైవర్లకి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగినది. రోడ్డు భద్రతా నియమాలు అందరూ తప్పక పాటించాలని ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇబ్రహీంపట్నం ఎస్ఐ నవీన్ కుమార్ తెలియజేశారు

# ఇంటి దహనం కేసులో నిందితుడు అరెస్ట్, రిమాండ్

## అన్న ఇంటిని కాల్చిన తమ్ముడు. ఆస్తి వివాదంలో కుటుంబం ఇచ్చోడా సీఐ సిహెచ్ రమేష్.



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముత్నూర్ గ్రామానికి చెందిన పైటానే ధనరాజ్ అనే వ్యక్తి కుటుంబ ఆస్తి వివాదం కారణంగా తన అన్న ఇంటిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. 13-04-2026న ఇంట్లో ఎవరూ లేని సమయంలో నిందితుడు పెట్రోల్ కొనుగోలు చేసి ఇంటిపై పోసి నిప్పంటించడంతో సుమారు రూ.5 లక్షల ఆస్తి నష్టం సంభవించింది. అడ్డుకోవడానికి ప్రయత్నించిన వ్యక్తిని కత్తితో బెదిరించి అక్కడి నుంచి పరారయ్యాడు. పోలీసులు సేకరించిన ఆధారాలపై 16-04-2026న నిందితుడిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి పెట్రోల్ సీసా, వాహనం, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కోర్టులో హాజరు పరచగా రిమాండ్‌కు తరలించారు. నిందితుడు: పైటానే ధనరాజ్ s/o పైటానే గౌతమ్, వయస్సు 28 సంవత్సరాలు, ముత్నూర్ గ్రామం, గుడిహత్నూర్ మండలం. బాధితురాలు: పైటానే సుజాత w/o సాయి కిరణ్, వయస్సు 28 సంవత్సరాలు, ముత్నూర్ గ్రామం, గుడిహత్నూర్ మండలం. ఈ సందర్భంగా ఇచ్చోడా సీఐ సిహెచ్ రమేష్ మాట్లాడుతూ, నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుడిహత్నూర్ ఎస్సై ఎల్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యుడి కీ ఢిల్లీలో ఘన సన్మానం.. లపమాణ స్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించిన పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి..






రాజ్యసభ సభ్యుడీగా ప్రమాణస్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డి, కి శాలువాతో ఘనంగా సన్మానించిన పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ని రాజ్యసభ సభ్యులు ప్రముఖ న్యాయవాది నిరంజన్ రెడ్డి గారితో మర్యాదపూర్వకంగా కలుసుకున్న దృశ్యం



నిర్మల్ జిల్లా ఏప్రిల్ 16 అమృత్ తెలంగాణ న్యూఢిల్లీ లో నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి,ని నిర్మల్ జిల్లా మాజీ జడ్పీటీసీ ల ఫోరమ్ అధ్యక్షులు, మాజీ సారంగాపూర్ మండల జడ్పీటీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు,అభినందనలు తెలియజేశారు. అలాగే రాజ్య సభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి,కి ఘనంగా శాలువాతో సన్మానం చేయడం జరిగింది . ప్రమాణ స్వీకారానికి వచ్చిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,ని, సలహాదారు సుదర్శన్ రెడ్డి,ని, ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ సభ్యులు నిరంజన్ రెడ్డి,ని, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దాన సరి అనసూయ సీతక్క,ను , రాజ్య సభ సభ్యులు అనీల్ యాదవ్, మైనారిటీ కామారెడ్డి సభ్యులు షబ్బీర్అలీ,ని మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తో పాటు రాష్ట్రానికి చెందిన మంత్రులు,సలహాదారులు, ఎంపీలు,ఎమ్మెల్యేలు మరియు ముఖ్య నాయకులు పాల్గొని రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డి, కి తమ హృదయపూర్వక శుభాకాంక్షలను తెలియజేశారు.

# దొంగ సయ్యద్ నవీద్ అలీ @ బడా ముష్రఫ్ పై పిడి యాక్ట్ నమోదు.

ఇప్పటివరకు ఇతనిపై 23 కేసులు నమోదు.

20 దొంగతనం కేసులు, మూడు గంజాయి కేసులు నమోదు.

సెల్ఫోన్ స్నాచింగ్ మరియు దోపిడి లకు పాల్పడిన నిందితుడు.


ప్రవర్తన మార్చుకోకుండా మరల దొంగతనాలకు పాల్పడుతున్న దొంగపై పిడి యాక్ట్ నమోదు

ఇదివరకే చర్లపల్లి జైలు లో ఉన్న నిందితునికి పిడి యాక్ట్ పత్రాలు అందజేత.

వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్

నిందితుడి వివరాలు

సయ్యద్ నవీద్ అలీఏబడా ముష్రఫ్ ఏ ముషూ s/o సయ్యద్ జహీర్, సంజయ్ నగర్, ఆదిలాబాద్.






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల పరిధిలో వరుస దొంగతనాలకు,సెల్ ఫోన్ స్నాచింగ్ కు, దోపిడీలకు పాల్పడుతున్న దొంగ సయ్యద్ నవీద్ అలీ ఏబడా ముష్రఫ్ ఏ ముషూ పై ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీసులు పిడి యాక్ట్ (Preventive Detention Act) నమోదు చేశారు. నిందితుడు గత కొన్ని సంవత్సరాలుగా వివిధ ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతూ, ఇప్పటివరకు సుమారు 20 దొంగతనం కేసుల్లో, 3 గంజాయి కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఆదిలాబాద్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, సయ్యద్ నవీద్ అలీ ఏబడా ముష్రఫ్, సంజయ్ నగర్ ఆదిలాబాద్ పట్టణానికి చెందిన వ్యక్తి, గత కొన్ని సంవత్సరాలుగా దొంగతనాలకు, దోపిడీలకు, సెల్ఫోన్ స్నాచింగ్ కు పాల్పడుతూ ఉన్నాడని తెలిపారు. ఇతనిపై 23 కేసులు నమోదు కాగా, అందులో 1 కేసులో కోర్టు ద్వారా నేరం నిరూపణ పొంది జైలు శిక్షను అనుభవించారు. జైలు నుండి విడుదలైన తర్వాత ఈ మధ్యలో అతనిపై 1 టౌన్, టూ టౌన్ గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్లో 6 కేసులు నమోదు అయినవని తెలిపారు. గతంలో పలుమార్లు చేసిన దొంగతనాలకు జైలు శిక్ష అనుభవించినా, జైలు నుంచి విడుదలైన తరువాత కూడా తన ప్రవర్తనలో మార్పు లేకుండా మళ్లీ దొంగతనాలకు పాల్పడుతూ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నాడు. ఇలాంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ప్రజల భద్రతను కాపాడడం కోసం ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సిఫార్సు మేరకు జిల్లా కలెక్టర్ నిందితుడిపై మళ్లీ పిడి యాక్ట్ నమోదు చేయడం జరిగింది. ఇదివరకే పలు నేరాలు చేసిన కేసులలో చర్లపల్లి జైలులో ఉన్న నిందితునికి అక్కడే పీడీ యాక్ట్ పత్రాలను అందజేయడం జరిగిందని తెలిపారు. నిందితుల అక్రమ కార్యకలాపాలను అరికట్టడమే పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్ మాట్లాడుతూ, పదేపదే నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టం పట్ల ఎలాంటి ఉపేక్ష ఉండదని హెచ్చరించారు. ప్రజలు కూడా అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# వ్యాధుల నియంత్రణలో భాగంగా దోమల వృద్ధిని అరికట్టాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






అమృత్ తెలంగాణలి మంచిర్యాల జిల్లా న్యూస్ ఏప్రిల్ 16, 2026: వ్యాధుల నియంత్రణలో భాగంగా దోమల వృద్ధిని అరికట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు డా.వేదవ్యాస్, టి-హబ్ ప్రతినిధి డా.శిల్ప లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 16 నుండి మే 15 వరకు జిల్లాలో వెక్టర్-బోర్న్ వ్యాధుల నివారణకు ప్రాధాన్యత ఇవ్వాలని, దోమలు, టిక్స్, ఫ్లీలు ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా వంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి నివారించేందుకు వైద్య శాఖ ముందుండి చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా, మండల స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సరిపడా నిధులు అందుబాటులో ఉన్నాయని, సరైన విధంగా వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్రామాలు, పట్టణాలలో గుంతలు పూడ్చడం, మురుగు కాలువలు శుభ్రపరచడం, నిల్వ నీరు తొలగించడం వంటి పనులు క్రమం తప్పకుండా చేపట్టాలని, సిబ్బంది తక్కువగా ఉన్న ప్రాంతాల్లో కార్మికులను వినియోగించి పనులను కొనసాగించాలని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలు, సంక్షేమ వసతి గృహాలలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, నెలవారీ ప్రణాళికను అమలు చేయాలని తెలిపారు. జూన్ 12న విద్యా సంవత్సరం పునఃప్రారంభమయ్యే నేపథ్యంలో పాఠశాలలలో 2-3 రోజుల ముందు శుభ్రపరిచే పనులు పూర్తి చేయాలని, విద్యార్థులకు అందించే ఆహారం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని దోమల నివారణ చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా నిల్వ నీరు ఉండకుండా చర్యలు తీసుకోవాలని, జూన్ 5వ తేదీ నుండి 15వ తేదీ వరకు మరొక దశలో వైద్య శాఖ చర్యలు కొనసాగించాలని తెలిపారు. జిల్లాలో మందులు, ద్రావణాలు, పడకలు సమృద్ధిగా ఉన్నాయని, మండల స్థాయిలో సిబ్బంది రోగులకు తగిన సేవలు అందించాలని ఆదేశించారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాలలో నెల రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కీటక దళిత వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టడం, దోమల వృద్ధిని అరికట్టడం, దోమల ద్వారా వచ్చే వ్యాధులను నియంత్రించడం కొరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే పాఠశాలలలో దోమల మందు పిచికారి చేయాలని తెలిపారు. నివాసాలలో దోమతెరలు, ఇంటి కిటికీలకు జాలీలు వాడటం, ఇంటి ఆవరణలో, నీళ్ళకుండీలు, బావుల వద్ద పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. బోదకాలు నివారణకు జిల్లాలో సంవత్సరానికి ఒక మోతాదు డిఇసి మాత్రలు వాడడం వ్యాధిగ్రస్తులకు ఉపశమనం కలిగిస్తుందని, జిల్లాలో కీటక జనతా వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టడంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని తెలంగాణ డయాగ్నొస్టిక్స్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు జిల్లాలో వైద్య శిబిరమును ఏర్పాటు చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించి తగు వైద్య చికిత్స అందించాలని తెలిపారు. వేసవి అయినందున వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తెలిపారు. మధ్యాహ్నము 12 గంటల నుండి 4 గంటల మధ్యలో ఎండ తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ఆ సమయంలో ప్రజలు బయటకు రాకుండా ఉండేలా వివరించాలని, అన్ని గ్రామాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగినదని తెలిపారు. ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు గొడుగు, తెల్లటి నూలు వదులు దుస్తులు ధరించాలని, తలపై టోపీ, రుమాలు ధరించాలని తెలిపారు. ఉదయం 11 గంటల లోపు సాయంత్రం 4 గంటల తర్వాత మాత్రమే ఆరు బయట పని చేసుకోవాలని. వడదెబ్బ తగిలిన వ్యక్తిని చల్లని గాలి ఉన్న నీడ ప్రదేశానికి చేర్చాలని, 108 ద్వారా ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. విధులలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కార్యక్రమాల సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు.

# "అరైవ్ అలైవ్" కార్యక్రమం లో భాగంగా సోషల్ మీడియా డే విజయవంతం

## వాహనదారులు డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలు తప్పనిసరి పాటించాలి : జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,






అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా కొనసాగుతున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమం నాల్గవ రోజు సందర్భంగా ఈరోజు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోషల్ మీడియా డే ను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం, ప్రమాదాలను నివారించడం వంటి అంశాలపై ప్రజలకు వివరంగా తెలియజేశారు. వాహనదారులకు సీట్ బెల్ట్ ధరించడం ఎంత ముఖ్యమో వివరించడంతో పాటు, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాల గురించి హెచ్చరించారు. అలాగే, డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులను అనుసరించడం ద్వారా ప్రమాదాలను ఎలా నివారించవచ్చో సూచించారు. ముఖ్యంగా, మైనర్ డ్రైవింగ్‌ను పూర్తిగా నిరోధించాల్సిన అవసరాన్ని ప్రజలకు స్పష్టంగా తెలియజేశారు. అలాగే, పోలీస్ సిబ్బంది తమ స్టేషన్ పరిధిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు,సమాచారం సోషల్ మీడియా వేదికలలో అప్లోడ్ చేసి,

మరింత మందికి రోడ్డు భద్రతపై అవగాహన చేరేలా చర్యలు తీసుకున్నారు. ఈ అరైవ్ అలైవ్ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులతో పాటు, అన్ని శాఖల అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు యువత, తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# చౌటుప్పల్ బస్టాండ్ ఎదుట ఓపెన్ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలి

చౌటుప్పల్‌రూరల్: అమృత్ తెలంగాణ: చౌటుప్పల్ నేషనల్ హైవే--65 విస్తరణలో భాగంగా బస్టాండ్ ఎదురుగా ఓపెన్ ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు. గురువారం చౌటుప్పల్ పట్టణంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సిపిఐ(ఎం) పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎండి జహంగీర్ మాట్లాడుతూ.. చౌటుప్పల్ హైదరాబాద్‌కు సమీపంలో ఉండటం, సుమారు లక్ష జనాభాతో వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో నేషనల్ హైవే విస్తరణ పనులు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టాలని అన్నారు. ప్రస్తుతం చిన్న కొండూరు రోడ్డు, తంగడపల్లి రోడ్డు వద్ద మాత్రమే ఓపెన్ ఫ్లైఓవర్ బ్రిడ్జులు నిర్మించడం వల్ల బస్టాండ్‌కు వెళ్లే బస్సులు, వాహనాలు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. అందువల్ల హైవే అధికారులు, స్థానిక ఎమ్మెల్యే




తక్షణమే స్పందించి బస్టాండ్ ఎదుట ఓపెన్ ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని,తద్వారా వ్యాపారస్తులు, స్థానిక ప్రజలకు సౌకర్యం కల్పించాలని కోరారు.

# అదిలాబాద్ మున్సిపల్ 99 రోజుల ప్రణాళికల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ప్రజా పాలన ప్రత్యేక ప్రణాళికలో భాగంగా మున్సిపల్ స్థాయి సమావేశాన్ని గురువారం స్థానిక ఎస్టీయూ భవన్లో నిర్వహించారు. ఎమ్మెల్యే పాయల శంకర్, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్, వైస్ చైర్మన్ మహమ్మద్ రోహిత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందు జ్యోతి ప్రజ్వలన చేసి రాష్ట్ర గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మున్సిపల్ తరపున ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మున్సిపల్ కమిషనర్ వివరించారు. అనంతరం ఆయా శాఖల అధికారులు కూడా వారి ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రుణాల చెక్కులను అతిథులు పంపిణీ చేశారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు చేశారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న వ్యాపారాలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ మాట్లాడుతూ... ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. అర్హులైన వారికి పథకాలతోపాటు ఆయా శాఖల వారీగా చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించేలా 99 రోజుల



యాక్షన్ ప్లాన్ లో భాగంగా తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రతి శాఖకు వారం రోజుల సమయం కేటాయించి వారి నివేదికలను తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ స్రవంతి, ఎల్.డీ.ఎం ఉత్పల్ కుమార్ ధమ్, మున్సిపల్ కమిషనర్ రాజు, తహసిల్దార్ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ రాథోడ్ నరేందర్, డీవైఎస్ఓ జక్కుల శ్రీనివాస్, సీడబ్ల్యూఓ మిల్క, ట్రాఫిక్ ఎస్సై దేవేందర్, కౌన్సిలర్లు అర్ణపూర్ణ, స్వాతి, ధోని జ్యోతి, చరణ్ గౌడ్, మున్న జైస్వాల్, గంట జీవన్, విజయ్, ఆత్రం వేంకటేష్, నాగ్ సేన్, మహెబూబ్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ మహిళ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా న్యూస్ ఏప్రిల్ 16, 2026: జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో కళాశాల ప్రిన్సిపల్ ఆర్. పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపల్ జి. అనూష, అధ్యాపక బృందంతో కలిసి అడ్మిషన్ల సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీలో అడ్మిషన్లు ప్రారంభించడం జరిగిందని, 2018 నుండి ఇప్పటివరకు అత్యుత్తమ వార్షిక ఫలితాలతో విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. కళాశాలలో ఉన్నత విద్య, పోటీ పరీక్షల శిక్షణకు, ప్రతిరోజు విద్యార్థుల మానసిక వికాసానికి ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బి. ఎ., బి. కామ్., బి. ఎస్ సి. లలోని వివిధ కోర్సులు అందించడం జరుగుతుందని, నిష్ణాతులైన మహిళ ఆధ్యాపకులచే బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు కాస్మోటిక్ చార్జెస్, యూనిఫామ్, ట్రాక్ షూ, నోట్ బుక్స్, స్పోర్ట్స్ షూ, స్టేషనరీ అందించడం జరుగుతుందని,



ఇంటర్నెట్ సదుపాయంతో కంప్యూటర్ ల్యాబ్ అందుబాటులో ఉందని, మెనూ ప్రకారం రుచికరమైన భోజనం, సైన్స్ ల్యాబ్, 10వేలకు పైగా పుస్తకాలతో గ్రంథాలయం, ఎన్ ఎస్ ఎస్ - 2 యూనిట్లు ఉన్నాయని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను నేరుగా కళాశాల కార్యాలయంలో / https://rdcmncl.blogspot.com/2026/04/application-for-degree-first-year-2026.html వెబ్ సైట్ లో ఈ నెల 25వ తేదీలోగా సమర్పించాలని తెలిపారు. ఈనెల 27వ తేదీన కౌన్సిలింగ్ నిర్వహించి జూన్ 1వ తేదీ నుండి తరగతులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# తమన్నా తళుకు బెళుకులు.. చూస్తూ ఉండిపోవాల్సిందే..!



మిల్కీ బ్యూటీ తమన్నా బాలీవుడ్ మూవీ చంద్ స రోషన్ చెహ్రా సినిమాతో తెరంగేట్రం చేయగా శ్రీ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత రెండేళ్లు తమిళ సినిమాల్లో నటిస్తూ వచ్చిన అమ్మడు మళ్లీ హ్యాపీడేస్ తో తెలుగులో నటించింది. హ్యాపీడేస్ సూపర్ హిట్ అవడంతో తమన్నాకి టాలీవుడ్ లో సూపర్ క్రేజ్ ఏర్పడింది. ఇక అక్కడ నుంచి ముందు యువ హీరోలతో నటించి ఆ తర్వాత స్టార్ ఛాన్సులు అందుకుంది అమ్మడు. సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి దాదాపు 20 ఏళ్ల కావొస్తున్నా ఇప్పటికీ యువ హీరోయిన్స్ కి పోటీ ఇస్తూ వరుస సినిమాలు చేస్తుంది తమన్నా. కేవలం హీరోయిన్ గానే కాదు అమ్మడు స్పెషల్ సాంగ్స్ కి కేరాఫ్ అడ్రెస్ గా మారింది. హీరోయిన్స్ లో కొద్దోగొప్పో డ్యాన్స్ చేస్తూ అలరించే తమన్నాతో జోడీ కట్టేందుకు స్టార్స్ కూడా ఆసక్తి చూపించారు. స్టార్ హీరోలతోనే కాదు సీనియర్ స్టార్స్ తో కూడా తమన్నా జత కట్టింది. చిరంజీవి నాగార్జున వంటి స్టార్స్ తో కూడా తమన్నా నటించింది. ఇప్పటికీ ఓ పక్క సీనియర్ ఫస్ట్ బెస్ట్ ఆప్షన్ గా తమన్నా తన సత్తా చాటుతుంది. మరోపక్క యువ హీరోలతో కూడా కలిసి చేసేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తుంది. తెలుగుతో పాటుగా తమిళ హిందీ పరిశ్రమల్లో కూడా తమన్నా సూపర్ క్రేజ్ తెచ్చుకుంది.

# అతని ప్రవర్తనతో చాలా భయపడ్డా!

ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. సౌత్ లో కనిపించాలంటే హీరోయిన్ మరీ సన్నగా ఉండకూడదని, అలా ఉంటే తప్పని శరీరాకృతి విషయంలో తాను ఎన్నో ఛాలెంజెస్ ఎదుర్కొన్నట్టు మాళవికా తెలిపింది. ఒకప్పుడు తనపై ఎన్నో విమర్శలు వచ్చాయని మాళవిక వెల్లడించింది. గతంలో తనపై వచ్చిన విమర్శలు తనను ఎంతగానో బాధించాయని చెప్తూ తనకు ఎదురైన ఓ చేదు అనుభవాన్ని మాళవిక బయటపెట్టింది. ఒకరోజు రాత్రి తాను ఫ్రెండ్స్ తో కలిసి ముంబైలోని లోకల్ ట్రైన్ లో జర్నీ చేశానని, ఆ జర్నీ టైమ్ లో తనని ఒకతని ప్రవర్తన చాలా భయపెట్టిందని మాళవికా మోహనన్ తెలిపింది. మరో సినిమాను ఓకే చేసిన ప్రభాస్ జర్నీ చేస్తున్న టైమ్ లో ఆ కంపార్ట్‌మెంట్‌లో తను, తన స్నేహితులు తప్ప ఎవరూ లేరని, ఆ టైమ్ లో ఒకతను తమ కంపార్ట్‌మెంట్ లోకి వచ్చేందుకు ట్రై చేశాడని, అక్కడున్న గ్లాస్ డోర్ నుంచి తొంగిచూస్తూ ముద్దిస్తావా అని సైగలు చేశాడని, అతని ప్రవర్తన తనను, తన ఫ్రెండ్స్ ను భయపడేలా చేసిందని, ఆ టైమ్ లో అసలేం చేయాలో అర్థం కాలేదని మాళవిక వెల్లడించింది. అలా భయపడుతూ ఉండగా ట్రైన్ మరో స్టేషన్ కు వచ్చిందని, అక్కడ తమ కంపార్ట్‌మెంట్ లోకి మరికొంత మంది వచ్చాక తమ భయం మొత్తం పోయిందని మాళవిక తెలిపింది. ఇక హీరోయిన్ లుక్స్ విషయంలో కూడా మాళవిక మాట్లాడింది. కొంచెం బరువు పెరిగి నార్త్ లో సినిమా చేయాలనుకుంటే అక్కడ ఛాన్సులు రావని, నార్త్ సినిమా కోసం కొంచెం సన్నబడి తిరిగి సౌత్ కు వస్తే ఇక్కడ బొద్దుగా ఉంటేనే బావుంటావంటారని మాళవిక తనకు ఎదురైన అనుభవాలను చెప్పుకొచ్చింది. దీంతో ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తల్లో కన్ఫ్యూజ్ అయ్యానని, తర్వాత మెల్లిగా సిట్యుయేషన్స్ అర్థమయ్యాయని ఏదేమైనా ఫిట్‌గా, హెల్తీగా ఉండాలని డిసైడ్



అయినట్టు అమ్మడు తెలిపింది. తన కెరీర్ స్టార్టింగ్ లో సన్నగా ఉన్నానని ఎంతోమంది ట్రోల్ చేశారని, ఆ తర్వాత కొంచెం లావు అయ్యేసరిగా అప్పుడు కూడా తనను విమర్శించారని చెప్పిన మాళవిక దక్షిణాది హీరోయిన్లు ఎక్కువగా బొద్దు మీదనే ఫోకస్ చేస్తారని, సోషల్ మీడియాలో కూడా బొద్దు కనిపించేలా దిగిన ఫోటోలనే షేర్ చేస్తారని సంచలన వ్యాఖ్యలు చేసింది మాళవిక.

# హైబ్రిడ్ పిల్లతో అందుకే అందరికీ ఇబ్బంది!

సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. ఆమెతో కలిగిన అనుభవాన్ని చందు రివీల్ చేసాడు. ఆ సమయంలో కథ, పాత్రల విషయంలో సాయిపల్లవి రెయిజ్ చేసే డౌట్లు మామూలుగా ఉండవు..ఆమెతో ఎవరు సినిమా తీయాలన్నా? ఒప్పించాలన్నా వాళ్లకు చుక్కలు కనిపిస్తాయన్నారు. సాయి పల్లవిని ఒప్పించడం అంటే? ఏ డైరెక్టర్కి అయినా ఓ సవాల్ గానే ఉంటుందని తన అనుభవాన్ని చెప్పే ప్రయత్నం చేసారు. తాజాగా సాయి పల్లవి కథలను ఎలా ఎంచుకుంటుందో రివీల్ చేసింది ఎలాటి పాత్రలోనైనా దాని లోతెంత అని చూస్తా. ఆ పాత్రలో బరువైన భావోద్వేగం ఉందా? లేదా? అన్నది ఎక్కువగా చూస్తా. దాని మీద నాలో నేనే విశ్లేషణ చేసుకుంటా. నటిస్తే ఎలా ఉంటుంది అన్నది మాత్రం సీరియస్ గా ఆలోచన చేస్తా. అన్నది తర్వాత సంగతి ఆ పాత్ర ద్వారా ప్రేక్షకుల్లో ఎంత వరకూ గుర్తింపు వస్తుందన్నది చూసుకుంటా. ఎందుకంటే ప్రేక్షకులకు నిజాయితీగల కథలు మాత్రమే చెప్పాలి. ఏ పాత్ర పోషించినా అందులో భావోద్వేగానికి ప్రేకేక్షకులు కనెక్ట్ అవ్వాలి. అలా కనెక్ట్ కాలేనప్పుడు ఎంత గొప్ప పాత్ర పోషించినా అది వృద్ధా ప్రయత్నమే అవుతుంది. అవార్డుల కన్నా ప్రేక్షకుల ప్రేమను గెలుచు కోవడం అన్నది గొప్ప విషయం. కానీ.. అవార్డుల గురించి ఎప్పుడు ఆలోచించను. ప్రేక్షకుల మెప్పు తర్వాత అవార్డులు వస్తే దాన్ని బోనస్ గా మాత్రమే భావిస్తాను. అలా అవార్డులకు రెండో ప్రాధాన్యత ఇస్తానని తెలిపింది. సాయిపల్లవి అందుకే తక్కువ సినిమాలు చేయగల్గింది. నటిగా తనకంటూ కొన్ని పరిమితులు విధించుకుని కొనసాగుతుంది. ప్రకటనల్లో కనిపించదు...గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటుంది. కోట్లు ఇస్తామన్నా నో ఛాన్స్ అంటూ రిజెక్ట్ చేస్తుంది




# ది పర్ఫెక్ట్ బోల్డ్ బ్యూటీ..!



శ్రీదేవి కూతురు జాన్వి కపూర్ బోల్డ్ ఇమేజ్ సంపాదించేందుకు బాగానే కష్టపడుతుంది. సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా సరే రెగ్యులర్ గా తన లేటెస్ట్ ఫోటో షూట్స్ తో తన మీద ఫోకస్ మిస్ అవకుండా చేస్తుంది. అందుకే రోజు ఒక కొత్త అవతారంలో కనిపిస్తుంది. గ్లామర్ షోలో తనకంటూ ఒక ప్రత్యేక ఉందంటూ ఆమె చేస్తున్న స్కిన్ షో చూస్తేనే అర్థమవుతుంది. మడి కట్టుక్ కూర్చుంటే అవకాశాలు కష్టమే అందుకే గ్లామర్ గేట్లు పూర్తిగా ఎత్తేసి తన అందాలతో అలరించేస్తుంది

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com